# ప్రభుత్వ డిగ్రీ కళాశాల - అవనిగడ్డ

## వివిసిమచివిత్రాల

విద్యార్థి

చేతిరాత పత్రిక

మార్చి సంచిక -2022

అంతర్జాతీయ మహిళా దినోత్సవ

ప్రత్యేక సంచిక

తెలుగు శాఖ



# సంపాదకీయం

"సమానమైన పనికి సమానమైన వేతనం" అనే నినాదంతో ప్రారంభమైన స్త్రీ సమానత్వ ఉద్యమాలు, కార్మికుల ఉద్యమాలుగా ఎదుగుతూ నేడు, ఇంటా, బయటా సమానత్వ సాధనకై పోరాడి, "ఆకాశంలో సగం - అవకాశాలలో సగం" గా ఆవిర్భవించిన స్త్రీలకు వందనాలు. నేడు మహిళలు ఒక పండుగలా జరుపుకుంటున్న మహిళా దినోత్సవాలకు తమ త్యాగాల ద్వారా అంకురార్పణ చేసిన మహిళలకు ఉద్యమాభివందనాలు. స్త్రీలను జెండర్ వివక్ష లేకుండా గౌరవించే అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ముచ్చటగా మూడవ సంచికను మహిళా దినోత్సవ ప్రత్యేక సంచికగా రూపొందించి, మీ ముందుకు తెస్తున్నాం. ఎప్పటిలా సహృదయంతో తప్పులు మన్నించి, పత్రికను ఆదరించి, మా విద్యార్థులను ఆశీర్వదించవలసిందిగా కోరుతూ....

డా.. కె.వి. శాంతకుమారి,
ప్రధాన సంపాదకులు,
అధ్యక్షులు, తెలుగుశాఖ.

# సిబ్బంది

అధ్యక్షులు : డా.. కె.. ఉమారాణి, ప్రిన్సిపల్

ప్రధాన సంపాదకులు: డా.. కె.వి. శాంతకుమారి, అధ్యక్షులు, తెలుగుశాఖ.

ఉప సంపాదకులు 1. కుమారి షాహిన్సా, బి.ఎ. తృతీయ

2. కుమారి లావణ్య, బి.ఎ. ద్వితీయ

3. చి. వై. సాయివరప్రసాద్, బి.కాం ద్వితీ

సహాయకులు : 1. కుమారి వై. భారతి, బి.ఎస్సి ద్వితీయ

2. చి.. షె. షెస్వాత్, బి.ఎస్సి ద్వితీయ

3. చి.. ఎన్.. గురుప్రసాద్, బి.ఎస్సి ద్వితీ

ముఖపత్ర అలంకరణ : చి.. శ్రీరాం శ్రీకాంత్, బి.ఎస్సి ద్వితీయ

చేతి రాత కారులు : 1. కుమారి ఆర్తి, బి.ఎ. ప్రథమ

2. ఘూన్న, బి.ఎ.

# సిబ్బంది

అధ్యక్షులు : డా.. కె. ఉమారాణి, ప్రిన్సిపల్

ప్రధాన సంపాదకులు: డా.. కె.వి. శాంతకుమారి, అధ్యక్షులు, తెలుగుశాఖ.

ఉప సంపాదకులు : 1. కుమారి షాహిన్, బి.ఎ. తృతీయ

2. కుమారి లావణ్య, బి.ఎ. ద్వితీయ

3. చి. వై. సాయివరప్రసాద్, బి.కాం ద్వితీ

సహాయకులు : 1. కుమారి వై. భారతి, బి.ఎస్సీ ద్వితీయ

2. చి.. షె. షెహ్వాత్, బి.ఎస్సీ ద్వితీయ

3. చి.. ఎన్.. గురుప్రసాద్, బి.ఎస్సీ ద్వితీ

ముఖపత్ర అలంకరణ : చి.. శ్రీరాం శ్రీకాంత్, బి.ఎస్సీ ద్వితీయ

చేతి రాత కారులు : 1. కుమారి ఆర్తి, బి.ఎ. ప్రథమ

2. ఘూన్న, బి.ఎ.

# మహిళా దినోత్సవ ప్రత్యేక కవిత

సేకరణ: డా. కె. వి. శాంతకుమారి,
అధ్యక్షులు, తెలుగు శాఖ.

"మీరు స్త్రీలైనందువల్ల
తలదించుకోకండి
ఎవరినీ ప్రార్థించకండి
ఎవరినీ అడుక్కోకండి
ఎవరినీ బెదిరించకండి
ధైర్యంగా తల ఎత్తండి
చేతులు కలపండి
భుజం భుజం కలిపి
పోరాటం చేయండి"

- రచయిత పేరు అలభ్యం

[స్త్రీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల పోరాటు చరిత్రకు 'ప్రియాంబుల్' [ఉపోద్ఘాతం] లాంటి యీ కవిత నేటికీ కొందరు స్త్రీలకు అవసరమేనని భావిస్తూ సమర్పిస్తున్నాను. ధన్యవాదాలు :)]

# వెళ్ళిపో!...

డా.. జి. ఉమారాణి,
ప్రిన్సిపాల్.

వేవేల విస్ఫోటనాల విధ్వంసం విరచిన శబ్దం
వేయి వేల విష నాల్కల విరుపు వినిపించిన శబ్దం
వేడుకోలు వెర్రిదై వినిపించా లేదని
వినని విశదంగా చెప్పిన వైనం
వెర్రిదా యీ మేఘం?
వేదన స్రవించే అశ్రుధారలు
వేవేలగా నేల మీద లా మెందుకు కురుస్తున్నాయి?
వెలుపలి చెమ్మలు, మురిసిన చెలమలు
ఒకటై వేదన నది ప్రవాహమై
వెళుతున్నా నా స్త్రమా
విడదీసిన విధి నిషిద్ధ వీధుల్లోకి....

[ నేటికీ ప్రేమ పేరుతో పురుషులు చేస్తున్న
మోసాలకు బలైపోతున్న స్త్రీలకు అంకితం.]

B. ఉమాబాల
BSC
తృతీయ

## స్నేహం వలన కలిగే జయాపజయాలు, స్నేహ పరిమితులు

బ్రహ్మదత్తుడనే రాజు ఒక చిలుకతో స్నేహం చేసేవాడు. మంచిమిత్రులుగా మారారు. కొన్ని రోజులకు చిలుకకు మగ చిలుక జన్మించింది. రాజు కుమారుడు ఆ చిన్న చిలుకతో ఆడుకుంటూ దాన్ని చంపేశాడు. అది చూసినా చిలుక ఆ రాజకుమారుని కళ్ళు పొడిచి, వచ్చి రాజుకు విన్నవించి, నేను ఇక్కడి నుండి వెళ్ళిపోతానంది. కానీ రాజు చిలుక చేసినది తప్పుకాదని చిలుక ఇక్కడే ఉండవచ్చునని చెప్పినా చిలుక మాత్రం. నేను మీ కుమారుడి అంధత్వానికి కారణమయ్యాను. ఇప్పుడు మీకు అది సరియైనదని అనిపించినా తర్వాత నా మీద పగ పెంచుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి నేను ఇక్కడ ఉండలేనంది. కాబట్టి రాజనేవాడు చిలుకలా తన జాగ్రత్తలో తాను ఉండాలని అందరినీ నమ్మినట్లు ఉన్నా తన జాగ్రత్తలో తాను ఉండాలని చెప్పారు. అదేకాక "పూర్తిగా తీరని ఋణం, పూర్తిగా ఆరని మంట పూర్తిగా చల్లారని పగ ఈ మూడింటి విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

ధర్మరాజుకి ఎవరికి ఏ పదవులలో నియమించాలి-అనే సందేహం వచ్చినప్పుడు భీష్ముడు ముని, కుక్క గురించిన కథలో వివరించాడు. ఒక అడవిలో పూర్వం ఒక ముని ఒక కుక్కని పెంచుకుంటుండేవాడు. ఆ కుక్క మునివెంట ఉండేది. ఒకరోజు ఒక పులి కుక్కను చంపపోతే ఆ కుక్క మునివెనుకకు వెళ్ళి దాక్కుంది. అప్పుడు కుక్కను ముని పులిగా మార్చగా అది ధైర్యంగా బ్రతుకుతుంది. ఒకానొక సందర్భంలో దానికి ఒక అనుమానం వచ్చి మునిని చంపాలనుకుంటుంది. ఈ విషయం తెలిసిన ముని దానిని కుక్కగా మార్చేశాడు. రాజనేవాడు దుష్టులకు పదవులను ఇవ్వరాదని చెప్పాడు.

Gopi Raj BSc (Data Science)

అహంకారం

అన్నక రాజ్యాన్ని శూరసేనుడు పరిపాలించేవాడు. పేరుకు తగినట్లే రణరంగ ధీరుడు. శౌర్యానికి కాలు దువ్విన శత్రువులను రణరంగంలో మదమణచి ఓడించేవాడు. శూరసేనుడి వద్ద యుక్తివర్మ మహా మంత్రిగా ఉండేవాడు. చుట్టుప్రక్కల ఉన్న చిన్న చిన్న రాజ్యాలను జయించడంలో రాజుకు సహాయ పడేవాడు. అలాంటి రాజ్యాల బలహీనతలను తెలుసుకొని, పెద్దగా బలప్రయోగ రక్తపాతం లేకుండానే సులువుగా వశం చేసుకోవడంలో తన బుద్ధికుశలతను, యుక్తి ఉపయోగించేవాడు. రాజ్యరక్షణ కోసం గిరి దుర్గానికి అవసరమైన మరమ్మత్తులు జరిపించి, శత్రుదుర్భేద్యంగా తయారు చేశాడు.

యుక్తివర్మ మంత్రాంగంతో శూరసేనుడి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో జీవించేవారు. రోజులిలా ప్రశాంతంగా గడిచిపోతుండగా ఒకసారి అనుకోని కరువు వచ్చిపడింది. ఆ ఏడాదంతా వర్షాలు లేక రాజ్యంలో ఎక్కడా పంటలు పండలేదు. రాజ్యంలోని ధాన్యాగారం నుండి పేదలకు తిండిగింజలను ఉచితంగా పంపిణీ చేశారు. వేసవి మొదలైయ్యే నాటికి రాజ్యంలో తాగునీటికి విపరీతమైన కొరత ఏర్పడింది. ప్రజలు నీటికోసం నానాయాతన పడసాగారు.

రాజ్యంలోని నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం కనుక్కోవలసి-నదిగా శూరసేనుడు తన మంత్రి యుక్తివర్మను ఆదేశించాడు. మంత్రి యుక్తివర్మ రాజ్యంలో వర్షాలు కురవకపోవడానికి గల కారణాలు తెలుసుకోవడానికి స్వయంగా ప్రయత్నాలు ప్రారంభించాడు. ఇందుకోసం రాజ్యమంతటా పర్యటించాడు. నీటి ఎద్దడికి గల కారణాల పై ప్రజల నుంచి సేకరించిన సమాచారంతో యుక్తి వర్మ ఒకరోజు మహారాజును

తెలుసుకున్నాడు.

రాజ్యంలోని ప్రజలు వంటచెరకు కోసం, గృహోపకరణాల కోసం చుట్టూ ఉన్న అడవులను ఇష్టానుసారంగా నరకడం వల్ల అడవులు దాదాపు అంతరించిపోయే దశకు చేరుకున్నాయి. అని చెప్పాడు. అంతేకాదు, ఈ సమస్యకు ఒక చక్కటి పరిష్కారాన్ని కూడా సూచించాడు. దాని ప్రకారం... రాజ్యంలోని ప్రజలు వివాహం చేసుకున్నా, శుభకార్యాలు జరుపుకున్నా తప్పకుండా పండు చెట్లు నాటాలి అని రాజు శాసనం వేయించాడు. శాసనం అమలు జరపడానికి ప్రత్యేక ఉద్యోగ బృందాలను నియమించాడు. ఈ శాసనాన్ని అమలు చేయనివారికి కఠిన శిక్షలు వేశాడు.

కొన్ని సంవత్సరాలు గడిచాయి. మంత్రి సలహా ఫలించింది. అడవంతా పచ్చదనంతో కలకలలాడింది. వర్షాలు సమృద్ధిగా కురవసాగాయి. దీనికంతటికి మూలమైన మంత్రిపేరు రాజ్యమంతా మార్మోగింది.

ఈ విషయాన్ని రాజు వేగుల ద్వారా తెలుసుకున్నాడు. ప్రజలంతా మంత్రిని పొగడ్తలతో నిండు సభలో పొగడడాన్ని రాజు తట్టుకోలేకపోయాడు. రాజనన్న అహంకారంతో ఒకరోజు మంత్రిని నిండుసభలో అకారణంగా నిందించాడు. అవమాన భారంతో మంత్రి రాజ్యం విడిచి వెళ్ళిపోయాడు. మంత్రిలేని రాజు ఒంటరివాడయ్యాడు.

అనాలోచిత నిర్ణయాలతో రాజుపట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. ఎన్నో ఏళ్లుగా అవకాశం కోసం ఎదురు చూస్తున్న శత్రురాజు ఒక్కసారి రాజ్యంపై దండెత్తి శూరసేనుడ్ని చిత్తుగా ఓడించాడు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని శూరసేనుడు రాజ్యం నుండి పారిపోయాడు. కొన్నేళ్ళు గడిచాయి. మారువేషంలో తిరుగుతున్న శూరసేనుడికి అడవి మధ్యలో తపస్సు చేసుకుంటున్న ఒక సాధువు కనిపించాడు. ఆ సాధువుకు తన కథనంతా చెప్పుకున్నాడు.

సాధువు సలహా, సూచనలతో అన్నకరాజ్యంలో అశాంతి ఏర్పడగానే శూరసేనుడు తాను తయారు చేసుకున్న మంతెల్లాంటి దండుతో దండెత్తి రాజ్యంలో తిరిగి తన స్వాధీనం చేసుకున్నాడు.... రాజ్యం చేతికి రాగానే శూరసేనుడు తన విజయానికి కారణమైన సాధువును రాజ్యానికి పిలిచి అతిథి సత్కారాలు చేశాడు.

రాజ్యానికి తగిన మంత్రిని సూచించమని వేడుకున్నాడు. అప్పుడు సాధువు మహారాజా! రాజైన వారు అహంకారంతో ఎవ్వరి మనస్సు నొప్పించరాదని, రాజ్యంలోని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని కన్నబిడ్డల్లా చూసుకోవాలని హితవు చెప్పి తానెవరో కాదని సాధువు రూపంలో ఉన్న యుక్తి వర్మనని, తన కుమారుడైన బుద్ధివర్మను మంత్రిగా చేసుకొని రాజ్యాన్ని పాలించమని చెప్పి, మరో మాటకు తావు లేకుండా తపస్సు చేసుకోవడానికి అడవుల్లోకి వెళ్ళిపోయాడు.

# కవితలు

ఎం. భానులక్ష్మి,
బి.ఎ. ద్వితీయ.

*

కన్నీటిని దాస్తున్న కన్నుల
అబద్ధాన్ని నవ్వుతున్న పెదవులు

నాపై నేను పొరపడుతున్న కాలం
నాకై నేను దూరమవుతున్న కాలం

నచ్చకపోయినా నటించాల్సిన గతి
ఇంకొంత కాలమంటూ ఇంకొంత
దూరమంటూ వ్యర్థమవుతున్న జీవితం

ప్రతి రోజు నా కోసం
రెక్కలు కట్టుకు వాలుతున్నది
తూర్పు దిక్కున ఓ తార.....
నాతో కలిసి అడుగులు వేస్తూ
నేను అలసిన వేళ
పడమర వైపు వాలుతున్నది.....
ఊరు వెళ్తూ చుట్టము చేత
వెండి వెలుగులు పంపుతున్నది.....
నాపై నల్లని దుప్పటి కప్పుతూ
కమ్మగా నిద్ర పుచ్చుతుంది.....

# కవితలు

ఎం. జ్ఞానలక్ష్మి,
బి.ఎ. ద్వితీయ.

* కన్నీటిని దాస్తున్న కన్నులు
అబద్ధాన్ని నవ్వుతున్న పెదవులు

నాపై నేను పొరపడుతున్న కాలం
నాకై నేను దూరమవుతున్న కాలం

నచ్చకపోయినా నటించాల్సిన గతి
ఇంకొంత కాలమంటూ ఇంకొంత
దూరమంటూ వ్యర్థమవుతున్న జీవితం

ప్రతి రోజు నా కోసం
రెక్కలు కట్టుకు వాలుతున్నది
తూర్పు దిక్కున ఓ తార.....
నాతో కలిసి అడుగులు వేస్తూ
నేను అలసిన వేళ
పడమర వైపు వాలుతున్నది.....
ఊరు వెళ్తూ చుట్టము చెంత
వెండి వెలుగులు పంపుతున్నది.....
నాపై నల్లని దుప్పటి కప్పుతూ
కమ్మగా నిద్ర పుచ్చుతుంది.....

## మహిళా మార్గదర్శి మహిళ

- వీరకుమారి
అర్థశాస్త్ర అధ్యాపకురాలు

విధాత వాణి, శ్రీహరి కొంగు పసిడి హరుని శక్తి
అమరవాహిని గాయత్రి భౌతిక రూపమైన మానిని
యుగాలు దాటినా తరాలు మారినా తరుణీమణి
నీ యిడుములు రూపు మారెనే, కాని రూపుమాయలేదు

కాలునెదురించిన కాంత కాలమూర్తులకు ఉగ్గుపోసిన ఉవి
భానుని స్థాణుని చేసిన భామిని అగ్నిపునీత ఐన అతివ
జమిత్ర పత్రాలతో విస్తరి కుట్టిన జాణ వెన్నుని విజేతగ నిల్పిన జా
నీ తాలిమి జగతిన జాతికి జవజీవాలే జవరాల.

బిడ్డలకు బుద్ధి చెప్పని గుమాత గుడ్డి ప్రేమ
పేగు బంధాన్ని కడుపునే దాచిన పుచ్చుడీక
కన్నపేగు చేతనే కంఠం ఛేదించబడిన కలకంఠి
స్త్రీ చరిత ఇలలో ఇంతులకి నేర్పును గుణపాఠం

# పట్టుదల

దాసి కమల్‌తేజ్
బి.ఎ. ద్వితీయ.

## The success of Life

జీవితానికి లక్ష్యమంటూ ఒకటి ఉండాలి. ప్రతి మనిషి జీవితంలో లక్ష్యం ఎంతో ముఖ్యమైనది. కొంతమంది జీవితం తెరచాపలేని నావ వంటిది. ఎందుకంటే తెరచాప ఎదురు గాలిని కూడా తనకు అనుకూలంగా మార్చుకుని నావను ముందుకు నడిపిస్తుంది. లక్ష్యంలేని జీవితం ఎప్పుడు ఎటు పోతుందో ఎవరికి తెలియదు. అని చెప్పిన తెలుగు మాస్టారు చెప్పిన మాటను మనోజ్ ఎప్పుడు తన జీవితంలో జ్ఞాపకం చేసుకుంటూ ఉంటాడు. ప్రతిమనిషికి తన జీవితంలో ఒక లక్ష్యమంటూ ఉండాలి. ఆ లక్ష్యమే తనను జీవితంలో ముందుకు నడిపిస్తుంది. అలా మనోజ్‌కు ఒక లక్ష్యమంటూ ఏర్పడింది. కాని అతనికి లక్ష్యానికి సామర్థ్యంగా ఉన్నది. అతనికి కనిపించలేదు. అయితే ఒకసారి మనోజ్ తెలుగు స్టోరీస్ కాలమ్‌లో చెక్ చేస్తే అతనికి కొన్ని లక్ష్యాలు కనిపించాయి. వాటిని అన్నిటిని మనోజ్ తన డైరీలో రాసుకున్నాడు. అతని లక్ష్యానికి తగిన వాటిని ఆ జాబితాలో ముందు రాసుకున్నాడు అయినా సరే మనోజ్‌కి ఒక కనప్రశ్నజన ఉంటునే ఉంది.

## పట్టుదల (Success) :-

అయితే చివరిగా మనోజ్ ఆ జాబితాలో ఉన్న మొదటి లక్ష్యాన్ని నిర్ణయించుకున్నాడు. ఆ లక్ష్యం ఏమనగా కలెక్టర్ (I.A.S) అవ్వాలని తన జీవిత లక్ష్యంగా అనుకున్నాడు మనోజ్.

పట్టుదల ఉంటే ఈ లక్ష్యాన్ని మనం సాధించగలం. అలాగే నమ్మకం ఉంటే చాలు ఎలాంటి లక్ష్యాన్ని అయినా సరే సాధించగల సమర్థులుగా మారవచ్చు. నమ్మకము, పట్టుదల లేనిదే దేనిని సాధించలేము. నమ్మకం అనేది జీవిత లక్ష్యానికి ఒక పునాది వంటిది. పట్టుదలతో దేనిని అయినా సరే సాధించగలను అని మనోజ్ నమ్మాడు. చివరికి కలెక్టర్ అయ్యాడు. ఎలాంటి లక్ష్యానికి అయినా సరే నమ్మకం అనేది అవసరం.

ముగింపు :-

ఈ కథలోని నీతిని గ్రహించి పూర్తిగా చెప్పేది ఏమిటంటే ఒక లక్ష్యాన్ని సాధించాలంటే నమ్మకం మరియు పట్టుదల చాలా ముఖ్యం.

"గమ్యం అనేది ఒక అవకాశం కాదు
అది ఎన్నుకోవాల్సిన లక్ష్యం.
ఎదురు చూడాల్సిన వస్తువు కాదు.
కృషితో సాధించాల్సినది."

లక్ష్యంతో కూడిన పట్టుదల ఉంటే ఖచ్చితంగా గమ్యం చేరుకుంటావు నేస్తమా.....

# కథ

P. సుస్మిత
B.COM
NO:43(COMP)

## కథ పేరు :: కోతిపాండ్లు

అనగనగా ఒక అడవిలో ఒక తోడేలు ఉండేది. అడవిలోని జంతువులను చంపి తిని ఆకలి తీర్చుకునేది. ఒకసారి మాత్రం ఎంత వెతికిన దానికి ఆహారం దొరికేది కాదు. అటువంటప్పుడు అది రాత్రి పూట అందరూ నిద్రపోయే సమయంలో అడవికి దగ్గరలో ఉన్న గ్రామానికి వెళ్ళి మేకలను చంపి అడవికి తెచ్చుకుని తింటు ఉండేది. తోడేలు చేసే పనుల్ని అడవిలో ఉండే ఒక కోతి చాలా కుతూహలంగా గమనించింది. ఆ విషయం తెలుసుకున్న తోడేలు చాలా తెలివిగా తాను చేస్తున్న పనుల గురించి కోతికి చెప్పేది యజమానులకు తెలియకుండా మేకలను ఎలా చంపుతుందో కోతికి వర్ణించి చెప్పేది. ఆ మాటలు విన్న కోతికి తోడేలు ఊరి వాళ్ళ కళ్ళు కప్పి మేకల్ని ఏ విధంగా పట్టుకుంటుందో చూడాలనిపించింది.

ఒక రోజు కోతి "నువ్వు ఆ గ్రామానికి వెళ్ళేటప్పుడు నన్ను కూడా తీసుకెళ్తావా! నీ పని తనం చూడాలనుంది అని తోడేలును అడిగింది. అప్పుడు తోడేలు "ఈ రోజు రాత్రికి నిన్ను తీసుకెళతాను. రాత్రికి సిద్ధంగా ఉండు" అని చెప్పింది తన ముచ్చట తీరబోతున్నందుకు కోతి చాలా మురిసిపోయింది.

తమ తోటలో పంటలో తినిపించుకోవాలని కొందరు యువకులు మేకలను కాపలకాయ సాగారు. ఆ విషయం తెలుసుకుని తోడేలు కోతితో కలిసి ఆ తోటలో ప్రవేశించింది. మేకలను తినడానికి వాటి దగ్గరకు తోడేలు వెళ్తుంటే ఆ యువకులు గమనించారు. మేకలు ఎలా మాయమవుతున్నాయో వారికి అర్థం అయింది. వెంటనే తోడేలు పై కర్రలతో దాడి చేశారు. ప్రక్కనే ఉన్న కోతిని కూడా కొట్టసాగారు. ఆ దెబ్బలకు తట్టుకోలేక కోతి, "మీ మేకల్ని తినడానికి వచ్చింది తోడేలు నేను కాదు కదా! నన్నెందుకు కొడుతున్నారు వదిలేయండి" అని అరిచింది.

"తోడేలుకి సహాయంగా వచ్చావు నిన్ను మాత్రం ఎలా వదిలిపెడతాం"! అంటూ కొట్టసాగారు. ఆ యువకులు తోడేలు వైపు తిరగగానే కోతి నెమ్మదిగా అక్కడ నుంచి తప్పించుకొని "బతుకు జీవుడా" అనుకుంటూ అడవికి చేరుకుంది.

ఇంకెప్పుడు ఇలాంటి బుద్ధి తక్కువ పని చేయకూడదనుకొని లెంపలు వేసుకుంది. అప్పటి నుంచి అటువంటి పనులకు దూరంగా ఉండసాగింది.

<u>నీతి</u>:- చెడు చేయకపోయినా చెడు చేసే వారి ప్రక్కన ఉంటే ప్రమాదాలు తప్పవు

*మహిళలపై దౌర్జన్యం*

G. తేజస్వి
III. BSC (com)
Roll NO:-7

1) భార్యలను తగలెయ్యటం:-

మన ప్రస్తుత సమాజంలో భార్యలను తగలెయ్యటం ఎక్కువ అయింది. అలాగే స్త్రీల వేధింపు కేసులు పెరుగుతున్నాయి. వార్త పత్రికలలో ప్రకటన రాగానే చదివిన స్త్రీ, పురుషులు "అన్యాయం, అక్రమం, ఘోరం, ఇలా అయిపోయిందే సమాజం అని హాహాకారాలు చేస్తారు. అంతే అంతటితో ఆగిపోతున్నది సమాజపు ఉలికిపాటు. కొన్ని సందర్భాలలో పోలీసులు నిందితులు శిక్షను తప్పించుకుంటున్నారు. నిజాయితీగల పోలీసు అధికారులు విలవిలలాడిపోతారు. వాటిని చూసి అవినీతిపరులైన పోలీసు అధికారులు స్త్రీ సొమ్ము చేసుకోగలిగామని సంతోషిస్తున్నారు. స్త్రీ జాతికి చెందిన వారు ఇలాంటి అన్యాయాన్ని సహితం వారు నిరసించటం లేదు.

పురుషునికి చికాకు కల్గించే అంశాలు: అతని దుర్మార్గానికి కారణాలు:-

1) ఆమె సంపాదనను స్త్రీ తన భర్తకు లేక అతని అత్తమామలకు ఇవ్వకపోవడం.

2) తన పెత్తనాన్ని మాటలలోగాని, చేతలలోగాని, వేరే విధంగాని ద్వారా గాని భార్య నిరసించడం.

3) ఆమె సంపాదన పరురాలు కాకపోతే భర్త తన చేతికి ఇచ్చిన పైకాన్ని ఇంటి ఖర్చుకు- ప్రతి పైసు లెక్క చెప్పటానికి ఆమె ఇష్టపడకపోవడం.

4) అతని ఇంటి వాళ్ళను ఆమె విమర్శించడం.

5) తన అనుమతి లేకుండా భార్య పుట్టింటికి వెళ్లడం.

6) అత్తకోడళ్ళ తగాదాలలో భర్త తన తల్లి పక్షం వహించి భార్యను దంచటం.

7) ఆమెకు సంతానం కలుగకపోతే ఆమెను గొడ్రాలుగా పొర్గొని తిట్టి కొట్టటం.

8) భర్త లాగానే భార్య కూడా ప్రతి విషయంలోను తన భర్త మనికి రాదు అనుకోదు.

* భార్యాభర్తల మధ్య తగాదా వస్తే ఏం చేయాలి?

1) ఇద్దరు కూర్చుని మాట్లాడుకోవడం. ఇతరులను ఆ సంభాషణలో జోక్యం కలుగజేసుకోనీయకూడదు.

2) కుటుంబ సలహా కేంద్ర సహాయాన్ని పొందటం.

3) పరస్పరావగాహనకు కృషి చేయడం.

4) తమ తప్పులను దిద్దుకోవటం తమ లోపాలను తొలగించుకోవటం.

5) సామాజిక శాస్త్ర, మానసిక శాస్త్ర, వైద్యశాస్త్ర నిపుణులను సంప్రదించటం.

**స్త్రీలు దీని కోసం ఏమి చేయాలి?**

ప్రస్తుతం చైతన్యాకల స్త్రీల సంఖ్య స్వల్పంగా ఉంది. మహిళా సంఘాల సంఖ్య తక్కువగా ఉంది. మహిళాభ్యుదయం దీని పైన గట్టిగా దృష్టి సారించటంలేదు. ఎక్కువగా ఆరోగ్యం, జీవనోపాధి, అక్షరాస్యత పైననే నొక్కి పెట్టబడుతున్నది. కాని స్త్రీల హక్కులు, స్త్రీల రక్షణ, స్త్రీలకు సదుపాయాలు, వనరులు వాటి పై స్త్రీలలో సదుపాయాలు వరంగా భారీ ఎత్తున ప్రచారం సాగాలి.

**స్త్రీలపై వేధింపులు:-**

ఇది అనేక విధాలుగా సాగుతున్నది.

1) అవహేళన, ఎగతాళి, ఆటలు పట్టించటం.

2) స్త్రీలను లైంగికంగా చికాకు పెట్టించటం.

3) స్త్రీల మానభంగాలు.

**ప్రజాభిప్రాయ నిర్మాణ విధానాలు:-**

అత్యాచారాలకు, స్త్రీల వేధింపు, స్త్రీలపై నేరాలకు వ్యతిరేకంగా నిర్మాణం అనేక రంగాలలో జరగాలి.

కుటుంబంలో:-

పిల్లల పెంపక బాధ్యత వహించేది తల్లిదండ్రులు. కాబట్టి ముందు పిల్లలు తమ తల్లిదండ్రులను గౌరవించాలి. తల్లిదండ్రులు వారి పిల్లలకి విద్యా బుద్ధులు నేర్పాలి.

విద్యాలయాల్లో

కుటుంబం తరవాత విద్యాలయాలు ప్రముఖంగా మన దృష్టిని ఆకర్షించాలి. పెద్దల యొక్క చిన్ననాటి భావాలు పిల్లల యొక్క జీవితాన్ని ప్రభావితం చేస్తాయి.

సమాజంలో:-

తరువాత సమాజాన్ని సంస్కరించే కార్యక్రమాన్ని చేపట్టాలి. మహిళా సమాజాల ద్వారా ప్రబోధం విస్తృతంగా సాగాలి. ప్రబోధం రెండు పద్ధతులలో కొనసాగాలి. ముందుగా మూఢ నమ్మకాలు పోవాలి.

స్త్రీలపై అత్యాచారాల నిరోధం:-

భార్యలను కొట్టడం, బాధించడం, చిత్రహింసలు పెట్టడం. భర్తలు భార్యలను చావు దెబ్బలు కొట్టడం ఇవన్నీ అత్యాచారాల క్రిందకి రావు. కాలేజిలలో ఆడ పిల్లలను మగ పిల్లలు ఏడ్పించడం ఇది అత్యాచారం కింద వస్తుంది.

## సమాజపరంగా పని జరగాలి:-

1) స్త్రీలను మానవులుగా పరిగణించే భావం ప్రజలలో వ్యాప్తి చేయుట

2) స్త్రీ, పురుషుల సమానత్వ భావనను పెంపొందించుట.

3) స్త్రీలలో జాగృతి, చైతన్యం పెంపొందించుట

4) స్త్రీలను ఇతోధికంగా విద్యావంతులను చేయుట

5) వారి హక్కులను వారు సద్వినియోగం చేయుట.

## పోలీసుల పరంగా జరుగవలసిన పనులు:-

పోలీసులు రెండు రకాలు, అవినీతి పరులు, సదాశయాలు కలవారు.

అవినీతి పరులను కఠినంగా శిక్షించే విధానాన్ని రూపొందించాలి. క్రొత్త ఎంపిక చేయుటంలో లోపభూయిష్టమైన విధానాలను అనుసరించటం వల్ల జరుగుతున్నది.

## సదాశయాలు కలవారు:-

స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు వారికి క్రొత్త విషయంగా తోస్తుంది. పోలీసులలో స్త్రీ పోలీసుల సంఖ్య తగినంతగా ఉండాలి.

పోలీసుశాఖ నిబంధనల సంహితను మార్చాలి.

వారికి పునశ్చరణ తరగతులను నిర్వహించాలి.

**అధికారులపరంగా:-** అత్యాచారానికి బలి అయిన స్త్రీని వైద్య పరీక్ష చేసే డాక్టర్లు, శవ పరీక్ష చేసే వారు పోలీసులు గురించి చెప్పిన సూచనలతో వర్తిస్తాయి. కాకపోతే కొద్దిపాటి మార్పులు ఉంటాయి. అందరి భావాలు ప్రేరణలు అందరికీ ఒకేలా ఉండవు

**న్యాయస్థానాల పరంగా:-**

1) వైవాహిక వ్యవహారాల్లో న్యాయమూర్తులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి
2) ఉచిత న్యాయ సలహాను మహిళ లాయర్లద్వారా ప్రజలకు ముఖ్యంగా స్త్రీలకు అందించాలి.
3) ప్రజలందరికీ న్యాయవ్యవస్థ ఇచ్చే రక్షణ సమానంగా ఉండాలి
4) మార్గదర్శక సూత్రాల కనుగుణంగా, స్త్రీలకు రక్షణ కల్పిస్తూ దశల వారిగా శాసనాలు రావాలి.
5) శాసనం వివక్షను పాటించరాదు.

**ముగింపు:-**

పై వాటి అన్నింటిని బట్టి స్త్రీలపై అత్యాచారాలు వేధింపులు, అన్యాయాలు, అక్రమాలు, మొదలైనవన్నీ జరుగు ఈ సమాజంలో ఇలాంటి వన్నీ ఆగాలి. సమాజంలో ముందు మూఢనమ్మకాలు పోవాలి. స్త్రీలను గౌరవించాలి అందరూ సమానంగా ఉండాలి. అందరూ సమానమే అనే భావన ప్రజలలో రావాలి.

# శరత్ చంద్ర చటర్జీ

K. Teja
I. B.Com (Gen)

తెలుగు వారు శరత్ బాబును ప్రేమించి గౌరవించినట్లుగా ఏ తెలుగు రచయితనూ ఇంతవరకు అనుభవించినట్లు దాఖలాల్లేవు. రావి చెట్టు, రామాలయం లేని ఊరులేనట్లే శరత్ పుస్తకం లేని ఇల్లు తెలుగు దేశంలో ఉండదు.

ఈయన బెంగాల్లోని హుగ్లీ జిల్లా దేవానందపూర్‌లో సెప్టెంబరు 15, 1976లో జన్మించాడు. ఆయన "ఈ దేశంలో కల్లా ప్రసిద్ధి చెందిన సోమరిపోతులను నేను. క్రొత్తదైనా నవల వ్రాసి వస్తుందని సాధారణంగా నేనాడి నోట్లో పోసుకోను" అంటారు.

ఈయన ప్రథమ సీక్రెటు - నేను మానవ హృదయాన్ని ఎరుగుదును. హార్ట్ స్పెషలిస్ట్ - సరే బాగుంది. తరువాత "కలం పట్టుకుని ఏది తోస్తే అది రాసేటటువంటి వాణ్ణి కాదు. మొదటి నుంచి చివరి దాకా ఒకే ఉద్దేశం పెట్టుకుని రాస్తాను. రచన ఉద్దేశ్య రహితంగా ఉండకూడదు ఆ తర్వాత - ఏమీ తెలియకుండా రాయగల అల్ప రచయితను కాను" అన్నాడు

భారతదేశంలో స్వలింగ సంపర్కుల యొక్క మొదటి అధ్యయనం చేసింది. ఆమె 1960 లో భారత దేశానికి తిరిగి వచ్చి కోల్కతా నుండి ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి అయిన పరితోష్ బెనర్జీని వివాహం చేసుకుంది. 1979 లో వారు విడాకులు తీసుకున్నారు. 1980లో ఆమె స్వతంత్రంగా పోటీ చేసి, ముంబై సౌత్ మరియు తెలంగాణాలో భాగంగా మెదక్ నుండి లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసింది. మెదక్ లో ఆమె ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా నిలబడి "మెదక్ ప్రజలను శ్రీమతి గాంధీ చేత మోసగించడం నుండి రక్షించాలని" ఆమె కోరుకుంది. ఆమె 6514 ఓట్లతో 9వ స్థానంలో నిలిచింది. 1980 ప్రారంభంలో బెంగుళూరుకు తిరిగి వచ్చారు.

ఆమె 21 ఏప్రిల్ 2013 లో గుండె పోటుతో ఆసుపత్రిలో మరణించారు.

శరత్ గారు హోమియోపతి వైద్యం తెలిసినవాడు.
అన్నట్లు శరత్ నల్లమందు వేసుకుంటాడు. పొగాకు బాగా పేలుస్తాడు. చదివిన తర్వాత ఆనందాతిశయంలో కన్నులు చెమ్మగిల్లకపోతే అదేం కథ అంటాడు.

రచయిత తను రాసేది నిర్మొహమాటంగా రాయాలి. పిరికి వాళ్ళు ఎన్నటికీ రచయితలు కాలేరు. బతుకు తెరువు కోసం నేను కలం పట్టలేదు.

రచయిత హృదయంలోని సారంగ అంతా రచనలో ఒక చక్కని పువ్వులాగ వికసించి ప్రస్ఫుటమైనప్పుడే ఆ రచనలో జీవం ఉంటుంది. సాహిత్యం కూడు పెడుతుందా, గుడ్డ పెడుతుందా, దాని వల్ల ఏం ప్రయోజనం అని చాలా మంది నిరసనగా అంటూ ఉంటారు. సమాధానంగా "సాహిత్యం లేని జాతికి అధోగతే" అన్నాడు శరత్.

ఉత్తమ సాహిత్యానికి ఎల్లలను చెరిపేసి గాలిలా నీరులా వెల్లువలా వ్యాప్తి చెందే శక్తి వుంటుందన దానికి శరత్ సాహిత్యం ఓ గొప్ప ఉదాహరణ. నిజానికి కేవలం సరిహద్దులను చెరిపేసే శక్తి కాదు. జాతి, మత, భాషా భేదాలను అధిగమించి మనుష్యులను ఏకం చేసే శక్తి ఉంటుందని రుజువు చేశాడు.

అతని నవలల్లో దుమారం లేపి చరిత్ర సృష్టించిన నవల "చరిత్రహీన్" బెంగాలీకి సాహిత్యం మూడో కన్ను. రచయిత సత్యకాముడై ఉండాలి. నిగర్వం అలవర్చుకోవాలి ప్రలోభాన్ని జయించాలి. ఇంత సాధన లేకుండా గొప్ప రచన ఆకాశం నుంచి ఊడిపడదు.

ఆయనకు ఒకటే లక్ష్యం మాత్రం ఉంది. ఆయన భావాలకు ఆయన రచనకు స్థానం ఉండాలా అని చూసుకుంటారు.

# ఆలోచనా విధానం

అందరికి నమస్కారం. మనం ఎదుటి వారి గురించి మాట్లాడేటప్పుడు వారి గురించి పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలి. మన మాటలు ఎదుటి వారిని బాధ పెట్టేల ఉండకూడదు. ఆలోచించి మాట్లాడాలి. ఈ కథ మీ ఆలోచనా శక్తిని పెంచి ఎదుటి వారితో ఎలా మాట్లాడాలో నేర్పిస్తుంది. అంతే కాకుండా ఎదుటి వారితో ఎలా ప్రవర్తించాలో నేర్పిస్తుంది.

ఒక 20 ఏళ్ళ అబ్బాయి వాళ్ళ నాన్నతో Trine లో వెళ్తున్నాడు. ఒక సారిగా గట్టిగా అరిచాడు నాన్న చూడు చెట్లు ఎలా వెనక్కి వెళ్ళిపోతున్నాయో అని అన్నాడు. వాళ్ళ నాన్న నవ్వాడు కాని ఆ ట్రైన్ లో ఉన్న వాళ్ళు ఇంత పెద్దోడు చిన్న పిల్లవాడిగా ప్రవర్తిస్తున్నాడు ఏంటి అని అనుకున్నారు. మళ్ళీ వెంటనే ఆ కుర్రాడు గట్టిగా అరిచాడు నాన్న చూడు మేఘాలు ఎలా వెనక్కి వెళ్ళిపోతున్నాయో అని అన్నాడు వాళ్ళ అందరు నవ్వుకున్నారు. కాని ఆ ట్రైన్ లో ఒక వ్యక్తి వచ్చి మీ అబ్బాయికి పిచ్చి ఉందా ఎవరైన మంచి డాక్టర్ కి చూపించకపోయారా అని అన్నాడు. అప్పుడు వాళ్ళ నాన్న నవ్వుతూ ఇప్పుడు మేము డాక్టరు దగ్గర నుంచి వస్తున్నాము మా అబ్బాయికి పుట్టినప్పటి నుండి కళ్ళు కనపడేవి కావు ఆపరేషన్ జరిగాక ఇప్పుడే మా ఊరు వెళ్తున్నాము. అందుకే ఇలా మాట్లాడుతున్నాడు అని అన్నాడు. ట్రైన్ లో ఉన్న వాళ్ళందరూ వాళ్ళ తప్పు తెలుసుకున్నారు. ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక ఉంటుంది

కాని మనం అదేమి తెలియక అతన్ని ఇది అని అది అని ముద్ర వేసి మాట్లాడుదుము కాని నిజాలు వాళ్ళ కథలు తెలుసుకుంటే మీరే ఆశ్చర్యపోతారు. కాబట్టి కొంచెం ఆగి దేని గురించి అయినా పూర్తిగా తెలుసుకొని మాట్లాడండి.